క్లుప్తంగా

కంఠమహేశ్వరస్వామికి జలాభిషేకం



చెన్నారావుపేట : మండలంలోని పాపయ్య పల్లిలోని కంఠమహేశ్వరస్వామికి గౌడ కులస్తులు శుక్రవారం జలాభిషేకం నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా గౌడ కులస్తులు ఇళ్ల నుంచి శుద్ధ జలాలతో గ్రామంలోని కంఠమహేశ్వరస్వామి, ఎల్లమ్మ, వన మైసమ్మ ఆలయాలకు చేరుకుని జలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కుల పెద్దలు మేడి ప్రభాకర్, అధ్యక్షుడు కత్తి స్వామి, మాజీ అధ్యక్షుడు బండి రమేశ్, నాయకులు బుర్ర సుదర్శన్, బుడిగె నరేందర్, రామగోని రవి, మేడి సుధాకర్, గండు రాజు తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం



నర్సంపేట రూరల్ : నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన పుట్టపాక రవిని రజక సంఘం నాయకులు, కుటుంబ సభ్యులు శాలువా, పూలబొకేతో శుక్రవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ పుట్టపాక కుమారస్వామి, నాయకులు పుట్టపాక రమేశ్, నెలుట్ల సుమన్, రాసెల్లి సతీశ్, పుట్టపాక దేవరాజ్, మధు తదితరులు పాల్గొన్నారు.

ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా విక్రమ్



వర్ధన్నపేట : వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా మండలంలోని కట్ర్యాల గ్రామానికి చెందిన న్యాయవాది బండారి విక్రమ్ ఎన్నికయ్యారు. ఆ జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం నిర్వహించగా విక్రమ్ బరిలో నిలిచి గెలిచారు. తన విజయానికి సహకరించిన న్యాయవాదులకు విక్రమ్ కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ఖానాపురం : ఆటో బోల్తా పడి ముగ్గురికి గాయాలైన ఘటన మండల కేంద్రంలోని హనుమాన్ సెంటర్‌లో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాలిలా.. మండలంలోని బుధరావుపేటకు చెందిన రవికుమార్ ఆటోతో నర్సంపేట దిశగా వెళ్తుండగా టేకులతండా వైపు నుంచి జాతీయ రహదారి దిశగా ద్విచక్ర వాహనంపై వేగంగా వచ్చిన ఇద్దరు యువకులు ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ఆటో బోల్తాపడగా ఆటోడ్రైవర్ రవికుమార్‌తోపాటు ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు చికిత్స కోసం నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

యువకుడికి..

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని బుధరావుపేటలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. బుధరావుపేటకు చెందిన ఉబేద్ జాతీయ రహదారి దాటుతుండగా నర్సంపేట నుంచి గూడూరు వైపు వెళ్తున్న గుర్తు తెలియని కారు ఢీకొంది. దీంతో తలకు, శరీరానికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఆయన్ను చికిత్స కోసం నర్సంపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

ఆర్థికసాయం



వర్ధన్నపేట : మండలంలోని నల్లబెల్లికి చెందిన బిర్రు ఉప్పలయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి ఉప్పలయ్య కుమారుడు ప్రొఫెసర్ డాక్టర్ బిర్రు దేవేందర్ బాల్యమిత్రులు శుక్రవారం రూ.5,116 సాయం అందజేశారు. తొలుత ఉప్పలయ్య చిత్రపటానికి సేవానిధి మిత్ర బృందం సభ్యులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సభ్యులు ఆరెల్లి శ్రీనివాస్, గోలి కొమురయ్య, బిర్రు యాకయ్య, మాజీ సర్పంచ్ ముత్యం సంపత్, నాయకులు బిర్రు పూలమ్మ, మాధవరెడ్డి, దేవేందర్, శ్యాంసుందర్‌రెడ్డి, రమణాచారి తదితరులు పాల్గొన్నారు.

పార్టీ జెండా ఆవిష్కరణ

నర్సంపేట : టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ అడప నర్సింగరావు జెండా ఆవిష్కరించారు. తొలుత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ జనరల్ సెక్రెటరీ సూర్యప్రకాశ్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు కొక్కు జంపయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కొర్ర రాజు, తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు మార్గం అనుసరణీయం



నల్లబెల్లి : సీఎస్ఐ చర్చిలో ప్రసంగిస్తున్న రెవరెండ్ ప్రసాద్

వర్ధన్నపేట : యేసుక్రీస్తు పయనించిన మార్గం సకల జనులకు అనుసరణీయమని అంబేడ్కర్ నగర్‌లోని చర్చి ఫాదర్ గోగో ప్రకాశ్ తెలిపారు. మండలంలోని చర్చిల్లో క్రైస్తవులు గుడ్ ఫ్రైడే శుక్రవారం నిర్వహించారు. అంబేద్కర్‌నగర్, నల్లబెల్లి గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం శిలువతో గ్రామాల్లో ఊరేగించారు. అంబేడ్కర్ నగర్‌లోని చర్చి ఫాదర్ గోగో ప్రకాశ్ మాట్లాడారు. మానవాళి చేసిన పాపాల విముక్తి కోసం యేసుక్రీస్తు శిలువపై ప్రాణాలు అర్పించారని తెలిపారు. కార్యక్రమాల్లో పార్నంది రాజు, యాకర సందీప్, జోసఫ్, ఇల్లందుల అనిల్, శివ, జోగు జోసఫ్, ఆనంద రాజు, ప్రవీణ్, ఏలియా, దయాకర్, కృష్ణవేణి, విజయ, కరుణాకర్, రక్షణ, వికాస్, పుల్లయ్య, కుమారస్వామి, మానస, ప్రవీణ్, అనిల్, భాస్కర్ పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండంలో క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే జరుపుకున్నారు. చర్చిలకు వెళ్లి యేసుక్రీస్తు చేసిన త్యాగాలను స్మరిస్తూ కన్నీటితో ప్రార్థన చేశారు. నల్లబెల్లి సీఎస్ఐ చర్చిలో యేసుక్రీస్తు జీవితంపై ఏర్పాటు చేసిన చిన్నారుల ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా రెవరెండ్ ఈపీ ప్రసాద్ ప్రసంగించారు. మానవులను పాపాల నుంచి రక్షించడం కోసం యేసుక్రీస్తు ప్రాణత్యాగం చేశారని చెప్పారు. క్రీస్తు మరణ, సమాధి, పునరుత్థానాల వెనుక దేవుని దివ్య సంకల్పం ఉందన్నారు. క్రైస్తవులు సన్మార్గంలో పయనించాలని కోరారు. వేడుకల్లో నల్లబెల్లి పాస్ట్రేట్ సెక్రెటరీ నాగెల్లి ప్రకాశ్, ఎంపీటీసీ జన్ను జయరాజు, కనుకం నవీన్, పరికి రత్నం, కొండి అశోక్, కల్లెపల్లి రఘువరణ్, కొలగాని సాంబయ్య, ఈదునూరి బుచ్చయ్య, నాగెల్లి సాల్మాన్, స్త్రీల మైత్రి సభ్యులు సుమలత, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.



నెక్కొండ : ప్రార్థన చేస్తున్న క్రైస్తవులు

నెక్కొండ : చంద్రుగొండలోని పరిశుద్ధ పేతురు చర్చిలో పాస్టర్లు మాట్లాడారు. దేవుని ప్రేమను పొందాలన్నారు. యేసు బోధనల్లోని సారాంశాన్ని గ్రహించే వారే ప్రేమను పొందుతారని తెలిపారు.

'మాదిగలకే ఎంపీ టికెట్ ఇవ్వాలి'



వర్ధన్నపేట : రమేశ్‌కు కండువా కప్పుతున్న మోహన్



పర్వతగిరి : సమావేశంలో మాట్లాడుతున్న మోహన్

వర్ధన్నపేట : మాదిగ సామాజికవర్గానికి చెందిన నాయకుడికే వరంగల్ పార్లమెంట్ టికెట్ ఇవ్వాలని అన్ని రాజకీయ పార్టీలను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు కేదాసి మోహన్ కోరారు. పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో 80 లక్షలు జనాభా కలిగిన మాదిగలకు ఎంపీ టికెట్ల కేటాయింపులో అన్ని పార్టీలు మోసపూరితంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. జాతీయ, ప్రాంతీయ పార్టీలు వైఖరి మార్చుకుని రిజర్వ్ అయిన మూడు ఎంపీ స్థానాలను మాదిగలకు మాత్రమే ఇవ్వాలన్నారు. అనంతరం పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన బొట్ల రమేశ్‌ను ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమిస్తున్నట్టు ప్రకటించారు. రమేశ్‌ను కండువా కప్పి అభినందించారు. సమావేశంలో నాయకులు కొమ్ముల భిక్షపతి, వక్కల కుమార్, రమేశ్, సన్నీ, సిద్దు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

'మాదిగ భవనాలు నిర్మించాలి'

పర్వతగిరి : రాష్ట్రంలో 80 లక్షల జనాభా ఉన్న నేపథ్యంలో మాదిగ కులస్తుల కోసం అన్ని జిల్లాల్లో మాదిగ భవనాలు నిర్మించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు కేదాసి మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని జిల్లా కేంద్రాల్లో మాదిగ భవనాల కోసం స్థలం కేటాయించి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడంతోపాటు రాజధానిలో ఎకరం స్థలం కేటాయించి భవనం నిర్మించాలని కోరారు. సమావేశంలో ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొమ్ముల భిక్షపతి, వరంగల్ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ వక్కల కుమార్, వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొట్ల రమేశ్, నాయకులు బొట్ల కనకరాజు, సంకినేని సంతోశ్, సంకినేని రాజు, బొట్ల పెద్ద వెంకటేశ్వర్లు, మునిగ రఘు తదితరులు పాల్గొన్నారు.

డివిజన్‌లో విద్యుత్ కోతల్లేవు

వర్ధన్నపేట : వర్ధన్నపేట డివిజన్‌లో విద్యుత్ కోతలు విధించడం లేదని ఆ శాఖ వరంగల్ డీఈ భిక్షపతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనివార్య పరిస్థితుల్లో మరమ్మతుల సమయంలో మాత్రమే కొంత అంతరాయం కలిగే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. అప్పటికప్పుడు ఏర్పడే సాంకేతిక సమస్యల వల్ల పట్టణంలోని కాలనీల్లో అక్కడక్కడా ఒకటి లేదా రెండు గంటల పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని స్పష్టం చేశారు. రెండ్రోజుల క్రితం పట్టణంలోని రాజస్థాన్ వీధిలోని ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె ఏర్పాటు చేయడంలో భాగంగా రెండు గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిపేసినట్టు తెలిపారు. ఎక్కడైనా మరమ్మతులు జరిగితే ముందు రోజు పత్రికా ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేస్తామని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

పరామర్శ



రాయపర్తి : మండల కేంద్రానికి చెందిన ఉడుత ఐలయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్, పార్టీ మండల అధ్యక్షుడు ఈదుల కంటి రవీందర్‌రెడ్డి, నాయకులు మచ్చ రమేశ్, మహమూద్, కుంట రమేశ్, గోవర్ధన్‌రెడ్డి, మచ్చ నీలయ్య, గారె భిక్షపతి, కుంట రాజు, శ్రీను, గౌస్‌ఖాన్ తదితరులున్నారు.

బస్టాండ్ ఆవరణలో గుమస్తా మృతి

నర్సంపేట రూరల్ : పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో గుమస్తా మృతి చెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. వరంగల్ నగరంలోని ఉర్సు ప్రాంతానికి చెందిన అఫ్జల్ (36) నర్సంపేటకు చెందిన ఖుర్షీద్ బేగంలకు కొన్నేళ్ల క్రితం వివాహం జరిగింది. వారికి ఇద్దరు పిల్లలున్నారు. అఫ్జల్ నర్సంపేటలో పండ్ల మార్కెట్‌లో గుమస్తాగా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కాగా అఫ్జల్ క్యాన్సర్ బారిన పడడంతో అప్పటి నుండి వరంగల్‌లోనే ఉంటున్నాడు. ఈ క్రమంలో గురువారం నర్సంపేటకు వచ్చి వరంగల్‌లకు తిరిగి వెళ్లిపోయాడు. కాగా నర్సంపేట బస్టాండ్ ఆవరణలో పడుకుని, ఉదయం బస్టాండ్ కాంపౌండ్‌లో చెట్టువద్ద కూర్చుని ఉండగా స్థానికులు గమనించారు. తదనంతరం మధ్యాహ్న సమయంలో అఫ్జల్ మృతి చెంది ఉండగా స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు చేరుకుని మృతదేహానికి పంచనామా చేసి పోస్టుమార్టం కోసం ఆస్పత్రికి తరలించారు. క్యాన్సర్‌తోనే చనిపోయాడంటూ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రమణమూర్తి తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులు వరంగల్‌కు తీసుకెళ్లారు.

నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు



ఆత్మకూరు : రౌడీషీట్ ఓపెన్ అయిన వ్యక్తులు నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ క్రాంతికుమార్ స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఆయన రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. ఎక్కడ కూడా చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడంలో పోలీసు శాఖ సహకరించాలని కోరారు. పోలీస్‌స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు.

'దందాల సంస్కృతి ఝాన్సీరెడ్డికి లేదు'



సమావేశంలో మాట్లాడుతున్న హరిప్రసాద్‌రావు

తొర్రూరు: పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే తప్ప, ఇసుక, భూములు, గ్రానైట్స్ వంటి దందాలు చేసే సంస్కృతి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డికి లేదని డీసీసీబీ డైరెక్టర్ కాకిరాల హరిప్రసాద్‌రావు అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. అమెరికాలో నిజాయితీగా సంపాదించుకొని, అందులో కొంత నియోజకవర్గ ప్రజలకు ఖర్చు పెట్టేందుకే రాజకీయాలకు వచ్చారన్నారు. తన కోడలును ఎమ్మెల్యేగా గెలిపించి, నిరంతరం ప్రజా సేవ కార్యక్రమాలతోపాటు నియోజకవర్గ అభివృద్ధి కోసం పని చేస్తుందన్నారు. ఈసమావేశంలో కాంగ్రెస్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, అనుమాండ్ల తిరుపతిరెడ్డి, సుంచు సంతోష్, సోమరాశేఖర్, శ్యాంసుందర్‌రెడ్డి, పెదగాని సోమయ్య, శ్రీనివాస్ , మల్లేశం, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

మల్లన్న ఆలయంలో డీడీఓపీ పూజలు

ఐనవోలు : మండల కేంద్రంలోని మల్లికార్జునస్వామి ఆలయాన్ని డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ (డీడీఓపీ) సత్యనారాయణ శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయనకు వేదపండితులు మధుకర్‌శర్మ, రవీందర్ శాలువా కప్పి ఘనంగా సన్మానించి స్వామివారి వస్త్రాలు, చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందించారు.

ఈద్గా అభివృద్ధికి కృషి చేయండి



కొండా మురళికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

ఖిలా వరంగల్: రంజాన్ ప్రార్థనలకు అనుకూలంగా ఉండేలా ఫోర్ట్ రోడ్డులోని ఈద్గా అభివృద్ధికి కృషి చేయాలని ఈద్గా సభ్యులు కోరారు. ఈమేరకు శుక్రవారం వరంగల్ తూర్పు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావును ఈద్గా అధ్యక్షుడు ఎంఏ.జబ్బార్, సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మురళీధర్‌రావు మాట్లాడుతూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి రంజాన్‌కు తగిన ఏర్పాటు చేయించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో చాంద్‌పాషా, మొహినొద్దీన్, సాబీర్ ఉస్సేన్ అలీ, షకీల్, అమ్జద్, సలాయొద్దీన్, అష్రఫ్, అంకూస్, యాకూబ్, జానీ, మాషూక్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు బైక్ మెకానిక్‌ల వినతి

ఖిలా వరంగల్: తమ సమస్యలు పరిష్కరించి సంక్షేమానికి చొరవ చూపాలని కోరుతూ తెలంగాణ ఆల్ టూవీలర్ మెకానిక్స్ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షుడు ఎండీ.జాఫర్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం జాఫర్ సమస్యలను వివరించారు. కార్యక్రమంలో నాగరాజు, శంకర్, శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బూత్ కమిటీ సమావేశం

ఖిలా వరంగల్: వరంగల్ 33వ డివిజన్ పెరకవాడలో ముత్తినేని శ్రీనివాస్ అధ్యక్షతన బీజేపీ బూత్ కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ముఖ్యఅతిథిగా బీజేపీ డివిజన్ ఇన్‌చార్జ్ బైరి శ్యామ్ హాజరై మాట్లాడారు. బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ముద్దసాని కృష్ణ, తిప్పని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను వినియోగించుకోవాలి



కూలీలతో మాట్లాడుతున్న ఏపీఓ శారద

దామెర : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను కూలీలు వినియోగించుకోవాలని ఏపీఓ శారద కోరారు. మండలంలోని ల్యాదెళ్ల చెరువు సమీపంలో చేపట్టిన ఉపాధి హామీ పనులను శుక్రవారం ఆమె పరిశీలించారు. ఏప్రిల్ 1 నుంచి కూలీ రేట్లు రూ.272 నుంచి రూ.300 వరకు పెంచుతున్నట్లు తెలిపారు. జాబ్‌కార్డు కలిగిన్న కూలీలందరికీ ఏటా 100 రోజుల పని కల్పిస్తామని చెప్పారు. కూలీలు పనులకు హాజరుకావాలని సూచించారు. అనంతరం నర్సరీని పరిశీలించి వనసేవకులకు పలు సూచనలు చేశారు. ఆమెతో పాటు ఫీల్డ్ అసిస్టెంట్ సుకినె శ్రీనివాస్, కూలీలు ఉన్నారు.

క్రీడలతో శారీరక, మానసిక వికాసం



టాస్ వేసి పోటీలను ప్రారంభిస్తున్న రాంబాబు

నర్సంపేట : క్రీడలతో శారీరక, మానసిక వికాసం కలుగుతుందని బీజేపీ పట్టణ కమిటీ అధ్యక్షుడు, కౌన్సిలర్ శీలం రాంబాబు తెలిపారు. పట్టణంలోని తలపెట్టిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను శుక్రవారం ఆయన టాస్ వేసి ప్రారంభించి మాట్లాడారు. యువత చదువులకే పరిమితం కాకుండా ఆటపాటల్లోనూ నైపుణ్యత పెంచుకోవాలని సూచించారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని చెప్పారు. టోర్నమెంట్ ఆర్గనైజర్ మాట్లాడుతూ పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లకు శీలం అయోధ్య జ్ఞాపకార్థం ప్రథమ బహుమతిగా రూ.40 వేలతోపాటు షీల్డ్ అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గోల్యానాయక్, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి కొంపెల్లి రాజు, గూడూరు సందీప్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, సీనియర్ నాయకుడు కూనమల్ల పృథ్వీరాజ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు నూనె రంజిత్, యువ మోర్చా పట్టణ అధ్యక్షుడు అచ్చ దయాకర్, ప్రధాన కార్యదర్శి భవానీ శంకర్, యువమోర్చా ఉపాధ్యక్షుడు కోమల సప్తగిరి, పట్టణ ఉపాధ్యక్షులు మల్యాల సాంబమూర్తి, ఠాకూర్ శివాంజనేయసింగ్, కందికొండ శ్రీను, మద్దెల శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శులు ఠాకూర్ విజయ్‌సింగ్, సామల పవ్రీణ్‌కుమార్, వరంగంటి రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌పై పోలీసులకు ఫిర్యాదు



గీసుకొండ : సీఐకి ఫిర్యాదు చేస్తున్న నాయకులు



సంగెం : ఎస్సైకి ఫిర్యాదు చేస్తున్న నాయకులు

గీసుకొండ : సీఎం రేవంత్‌రెడ్డిపై అసత్య, అనుచిత వ్యాఖ్యలు చేశాడని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై కాంగ్రెస్ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆ పార్టీ నాయకులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ పవన్‌కుమార్‌కు గురువారం ఫిర్యాదు చేశారు. కేటీఆర్‌ఎస్ చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రావుల శ్రీనివాస్‌రెడ్డి, పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడా కొమురారెడ్డి, నాయకులు కొండేటి కొమురారెడ్డి, జావిద్, కందుల అశోక్, కూసం రమేశ్ తదితరులున్నారు.

సంగెం : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చొల్లేటి మాధవరెడ్డి ఫిర్యాదు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో కేటీఆర్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్సై ఎల్.నరేశ్‌ను కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి జనగాం రమేశ్, మాజీ సర్పంచ్ పోతుల ప్రభాకర్, నాయకులు గుగులోత్ రవీందర్ నాయక్, ఆగపాటి రాజు, అచ్చ నాగరాజు, పులి సాంబయ్య, కాగితాల జగన్నాథచారి, గుగులోత్ అవినాశ్, కర్జుగుత్త గోపాల్, బోగి రవి, కడారి వంశీ తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ పనుల్లో నాణ్యతాలోపం



నాణ్యతాలోపంతో చేపట్టిన డ్రెయినేజీ పనులు

పర్వతగిరి : మండలంలోని దౌలత్‌నగర్‌లో చేపడుతున్న డ్రెయినేజీ పనుల్లో నాణ్యత లోపించిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు పర్యవేక్షించకపోవడంతో కాంట్రాక్టర్ నాసిరకం పనులు చేస్తున్నట్టు తెలుస్తోంది. డ్రైనేజీ పనుల్లో సిమెంటు శాతాన్ని తగ్గించి నాసిరకం సిమెంటుతో చేపట్టినట్టు కనపడుతోంది. ఇసుకకు బదులు చూర వాడడం, వాటర్ క్యూరింగ్ సరిగా చేయకపోవడంతో డ్రెయినేజీ పనుల్లో నాణ్యత లోపించిందని స్పష్టమవుతోంది. అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి పనులు నాణ్యతతో చేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

కాంగ్రెస్‌లో ఊపందుకున్న చేరికలు



కాంగ్రెస్‌లో చేరిన నాయకులతో ఎమ్మెల్యే నాగరాజు, డీసీసీబీ చైర్మన్ రవీందర్‌రావు, ఎంపీపీ మధుమతి

ఐనవోలు : కాంగ్రెస్ పార్టీలో చేరికలు ఊపందుకున్నాయి. శుక్రవారం వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని ఐనవోలు, వర్ధన్నపేట మండలాల నుంచి సుమారు 500 మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు వరంగల్ డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఎంపీపీ మార్నేని మధుమతి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి గ్రామం నుంచి కాంగ్రెస్‌లో చేరేందుకు నాయకులు క్యూ కడుతున్నారంటే కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు ఉన్న అభిమానం, నమ్మకమే అన్నారు. కొత్తగా చేరుతున్న నాయకులు ఎలాంటి షరతులు లేకుండా పూర్వ కాంగ్రెస్ నాయకులతో కలిసిపోవాలన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. మండలంలోని 17 గ్రామాలు, వర్ధన్నపేట నుంచి 3 గ్రామాల నుంచి సుమారు 600 మంది నాయకులు కాంగ్రెస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీ మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్‌తోపాటు పూర్వ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నేటినుంచి విగ్రహ ప్రతిష్ఠాపన

కరీమాబాద్: గ్రేటర్ వరంగల్ పరిధిలోని గణేశ్ నగర్‌లో నేటి (శనివారం) నుంచి అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు నెల్లూరు శ్రీనివాసరావు, సుతారి రాజు తెలిపారు. కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కాలనీలో స్వయంభూగా వెలిసిన అభయాజంనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనకు సంబంధించిన అంకురార్పణ, స్వస్తి, పుణ్యాహ వచనాన్ని శనివారం నిర్వహించనున్నట్లు చెప్పారు. యాగశాల ప్రవేశం, హోమం, గ్రామోత్సవం, లక్ష్మీ పూజ, కుంకుమ పూజ, ధాన్యాది, జలాధివాసాలు ఆదివారం, విగ్రహ ప్రతిష్ఠాపన, యంత్ర ప్రతిష్ఠాపన, దృష్టి కుంభం, నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠాపన, తొలిదర్శన పూజలను సోమవారం నిర్వహించడంతోపాటు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వివరించారు. వేద పండితుడు వేణునాథ శాస్త్రి ఆధ్వర్యంలో పూజలు జరుగుతాయని వారు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో కోశాధికారి చిన్నాల రాధాకిషన్, ముఖ్యసలహాదారుడు గుగులోత్ విజయ్, అలువాల సారంగం, రంజిత్, రవీందర్, రవిబాబు, లక్ష్మి నారాయణ, అశోక్, రాకేష్, శ్రీనివాస్, రవి, కిరణ్, సాంబయ్య, కొమురెల్లి, సుమన్, కాలనీవాసులు పాల్గొన్నారు.